# రంధ్రాన్వేషి

(మొదటిపేజీ కొరవ)

బహిరంగముగా యీతత్వమును ప్రదర్శించుట నాగరకతకు ఒక చిహ్నమంటిరి.

ఈమధ్య రామమూర్తిహోటలులోకి ఒక హరిజనుని రానీయలేదని ఇంద్రగంటిప్రాస్తే కురుగంటి వ్యాఖ్యానించినారు. ఇది పబ్లిక్ హోటల్లో జరగడం అన్యాయమే! కాని, యీనేరం ఒక్క రామమూర్తే చేసినాడా? బ్రాహ్మణహోటళ్ళలో బ్రాహ్మణ అబ్రాహ్మణ భేదాలు పాటింపబడుచుండలేదా? ఇది ఇంతకంటె ఘోరంగాదా? ఒకటిరెండు బ్రాహ్మణ హోటళ్లు హరిజనుల అబ్రాహ్మణపంక్తిలో కూర్చుండబెట్టుచున్నవట! దీనికి సంతోషమేగాని, బ్రాహ్మణపంక్తికి అంటు ఆపాదింపజేయుచుండడమే వీరి తెలివితేటలు. పాపం! కురుగంటికి యీలాంతర్యం తెలియలేదు గాబోలు!

రైల్వేహోటళ్ళలో—పెరియా రామస్వామివారు కర్పుణ్యాన యీపీడ తీరిపోయింది. నాయకర్ రైల్వేబోర్డుసభ్యులుగా గావించిన మొదటిసేవయిది. అట్లనే పబ్లిక్‌హోటళ్ళలో యీభేదమును పాటించిన వారికి ప్రభుత్వం వెంటనే లైసెన్సులు రద్దుచేసి యీ అన్యాయమును నిర్మూలించవలసివున్నది.

పార్లపల్లి కాంగ్రెసుఎన్నికల తదనంతరం.

జిల్లాకాంగ్రెసు ఎన్నికలసందర్భంలో పార్లపల్లిలో జిల్లాకాంగ్రెసు వైరాలు - పూరిపార్టీలు పెనవేసుకొని పోయినవి. వృద్ధికిరావలసిన యువకులు బస్తీప్ ముఠా అడపాలబోదరవర్గాన్ని యాచించడం మాత్రం గౌరవప్రదంగాదు. యీ యువకులు నిన్నటివరకు అల్లిరెడ్డి ఆవేశాలను నిరోధించినవారే, ఇక వారు కాకు సుబ్బారెడ్డి, తమకు వ్యతిరేకంగా పల్లాపు కాల్వవిషయంలో పనిచేసినాడన్న కరుషుమంటతీర్చుకోను - ఉగ్గుపాలతో కాంగ్రెసు బోధామృతం త్రాగినవారివలె ప్రవర్తించినారు. బహాను సహాయంతో స్వరాజ్యంవచ్చినా అంగీకరించనన్న గాంధిమహాత్ముని వాక్యం ఈయువకులు సదా స్మరించుచుందురు గాక!

ఇది ఆనాటికథ - ఎన్నిక శాంతంగ జరిగింది. కాని మరుదినంమొదలు తమకు ఓటుయి వ్వారిని. బయటికిరానీయక, పిటికయ్యలలో బండ్లు గొట్టి పూర్వ విరంతుల అనాగరిక చర్యలుచేయుచు వేటి స్వాతంత్ర్యయుగం సహించదని అడపాలబోదరులు గ్రహింతురుగాక. బహిర్యామికిపాయ్యక్రీంను నిరోధించుట భగవద్గీతచదివేకృష్ణారెడ్డిగారికి ఉచితమని తోచినా ప్రభుత్వం (కాంగ్రెసు కాకపోయినా పరవాలేదు) సహించదని అధికారులు వీరికి పాఠం చెప్పవలసివున్నది. అనలుచాలావరకు దేవాలయభూములు, వీరి దేవాలయపాలన అన్యాయంగావున్నవి. బోర్డువారు ఈవిషయంలోగూడ చర్యతీసుకోవలసివున్నది.

దీనికిపైన పార్టీలు పెంచుకొంటే ప్రక్కనవుండే విడవలూరును మనసులోపెట్టుకొని మనలమని మిత్రులకు హెచ్చరిస్తున్నా!

ఈసందర్భంలో ఇంకొకమాట.

అడపాలవారు తమగ్రామం - చెన్నారవుపాటిలో రైతుల దౌర్జన్యాన్ని ఆదరిస్తున్నారని వదంతులు. ఆగ్రామం ప్రవేశించరాదని రెడ్డిగారికి 144 సెక్షను జారీచేయబడినదట రైతులు కాంగ్రెస్‌సంఘానికి ఒకవినతిని పంపుకొనివున్నారు. తమపక్షియులకు సహాయంచేసినారని జిల్లాకాంగ్రెస్‌వారు యీవిషయమై ఉపేక్షింపకుందురుగాక!

## మెట్టతాలూకాల్లో భావులపూర్తికి గడువు పెంచాలి.

అధికాహారోత్పత్తికి ప్రభుత్వసహాయంతో భావుల త్రవ్వకం మెట్టతాలూకాల్లో గడువులోపల పూర్తిచేయుటకు వీలుకాకున్నది. రాతినేల, 30 అడుగులు త్రవ్వినదే నీరుపడదు. తగినపనిముట్లు దొరకడం దుర్లభం. కావున జూలై ఆఖరుగడువు సెప్టెంబరు ఆఖరుకు పెంచవలసిందిగా కోరుచున్నాను.

—పంచాగ్నుల వెంకటేశ్వరశర్మ.

In The Court of The

**DISTRICT JUDGE OF CHITTOOR.**

O. P. No. 4 of 1946.

In the matter of the Estate of deceased Rahima Bi and Syed Yusuf belonging to minors.

Petitioners: Minor 1. Syed Haroon
" 2. Syed Khaja
" 3. Vahidunnessa alias Syed Ani guardian Hayat Bi wife of Abdul Razak.

Respondent: Syed Fakruddin Saheb son of Syed Khasim Saheb

Notice to relatives & next of Kin

Maternal uncles.

1. Abdul Khader 2. Mahamad Ansor 3. Abdul Rahiman

Maternal aunts (mother's sister)

4. Mahboob Bi 5. Ghouse Bi 6. Chan Bi 7. Fatima Bi 8. Beebi

Paternal grand mother. Basiri Bi

Notice is hereby given to the above persons that Hayat Bi has filed the petition to declare and appoint her as guardian for the person and property of the minors and the matter will be heard and disposed of on 12-8-46.

M. S. S. Raghavan

*Advocate.*

## పెద్ద రాట్నములు

★

అమ్మకానికి సిద్ధంగున్నవి. మొత్తంగాకొంటే కన్సెషన్. వివరాలకు.

మేనేజరు } కె. సుబ్బరామయ్య,
ఎ. బి. ఎస్. ఎ. నెల్లూరు } కావలి.

నెల్లూరు జిల్లా కోర్టులో

ఒ. పి. నెం. 71/46.

పిటీషనరు:—అరిశర్ల గురుమూర్తి.

రెస్పాండెంటు:—గాదంశెట్టి బాలయ్య.

ఈనెంబరు పిటీషనరు తన మైనరు కుమార్తె ఆస్తి ఆసామికి తనను గార్డియనుగా నియమించమనికోరుచూ పైపిటీషను దాఖలుచేసుకొనియున్నాడు. ఇందువిషయమై ఎవరికి ఏలాటి ఆక్షేపణయున్ననూ శ్రీ కోర్టువారిఎదుట తే 7—8—46 ది పగలు 10 గంటలకు హాజరై తెలుపుకోవలెను.

అర్. వి. గోవిందరావు.

పిటీషనరువకీలు.

నెల్లూరు డిస్ట్రిక్టు మున్సబు కోర్టులో.

స్మాలకాజ్ సూటునెం. 150/46.

దాగటం వెంకటసుబ్బయ్య:—వాది.

పెన్నేపల్లి చెంచుపాపయ్య పురఫ్ అల్లయ్యయ్య:—

ప్రతివాది.

సాకిన్ గూడూరుతాలూకా చావలి.

ప్రతివాదికి యిందువల్ల తెలియచేయడమేమనగా: యీనెంబరున వాది 4—4—1943 తేదిన పీవు వ్రాయించియిచ్చియుండు ప్రోనోటుబాకీకు అసలు పాయిదాలు 138—14—9 యను రాబట్టుకొనుటకు పీమీద దావా దాఖలుచేసియున్నారు. సదరు దావా నీకు నోటీసునిమిత్తం 29.7.46 తేదికి వాయిదావేయబడియున్నది. బి. వి. సుబ్రహ్మణ్యం.

వాదిఅడ్వొకేటు.

నెల్లూరు డి. ము. కోర్టులో

ఇ.పి. నెం. 424/45 ఒ.ఎస్.నెం. 524/-933.

వాది: కుప్పా అప్పారెడ్డి

ప్రతివాద్లు: 1. శెట్టిపల్లి వెంకటసుబ్బయ్య వగైరా

యీనెంబరు ప్రతివాద్ల రాపూరు తాలూకా రా॥ వెలిగొట్లపల్లె గ్రామంలోని యిండ్లు కొయ్యలమును యీ డిక్రీదాకికి 5—8—46 తేది నెల్లూరు జిల్లాకోర్టువద్ద యీలం వేయబడును.

సి. కృష్ణస్వామి, వాది.వకీలు.


*Our Anniversary* ★

★ ★ *our Thanks.*

27th July 1946, marks our Anniversary an year of successful business. The kind patronage of our clients has afforded us this happy occasion and may hold forth many more too.

Our thanks, we offer and announce

**SPECIAL ANNIVERSARY SALES WEEK**

From 27-7-46 for a week

At

Concession prices.

★

Always to be of service

**THE ELEGANT STORES**

NELLORE.

మా వార్షికోత్సవానికి

★ అభినందనాలు.

27-7-46 తేది

వాణిజ్య ఫలప్రద సూచకమగు మా వార్షికోత్సవదినము. దీనికి సహాయకారులు సుహృదులగు మా అభిమానులే. ఎల్లరి ఆదరాభిమానములతో యిట్లే అనేక వార్షికోత్సవములు విజయవంతముగా జరుగుగాక.

★

ఇవే మా అభివందనములు.

★

27-7-46 నుండి ఒక వారం రోజులు మాత్రము తక్కువ వెలలతో

వార్షికోత్సవప్రత్యేక విక్రయువారము.

★

నిరంతరం మీ యాశీస్సుల నర్థించు

"ఎలిగెంటు స్టోర్సు"

నెల్లూరు.


Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.